

# హైటెక్ అటాక్!

**రోషన్ మొగల్**

ప్లాట్ ఫాం మీద అరగంట నుండి ఎదురుచూస్తోంది ప్రమిద. పదిహేను నిమిషాల ముందు రావలసిన కృష్ణాఎక్స్‌ప్రెస్ ఇంకా రాలేదు.

ఒంటరిగా, రాని ట్రైన్ కోసం ప్లాట్‌ఫాం పై ఎదురుచూడడంలో ఉన్న బాధ తెలుసు ప్రమిదకు, అందుకే తోడు యర్రం శెట్టి శాయి "జనరంజని" తెచ్చుకుంది.

"హైద్రాబాద్ జానే వాలి కృష్ణా ఎక్స్‌ప్రెస్ ప్లాట్ ఫాం నంబర్ తీన్ పర్ ఆ రహీ హై.... అటెన్షన్ ప్లీజ్...." అని వరుసగా మూడు భాషల్లో వచ్చిన అనౌన్స్‌మెంట్‌తో జనరంజని పుస్తకం... హ్యాండ్ బ్యాగ్‌లో ఉంచుకొని, తన ప్రక్కనే ఉన్న బ్రీఫ్‌కేసు ఓసారి చూసుకొంది.

అటువైపు నుండి వెళ్తున్న పోర్టర్‌ను పిలిచి "ఎస్‌ఫోర్" ఎక్కడ వస్తుందో మరోసారి కన్‌ఫాం చేసుకొని తను కూర్చొన్న చోటునుండి కొంత దూరం వెళ్ళి నిల్చుంది.

'ఎస్ ఫోర్' సరిగ్గా తనకు ఎదురుగా ఆగింది. అందులో నుండి ఎవరూ దిగకపోగా... ఎక్కేవాళ్ళెవరూ లేకపోవడంతో నింపాదిగా ఎక్కి తన సీట్లో కూర్చుంది.

సరిగ్గా పై బెర్తులో ఓ పంతులు జీవితంలో మొదటిసారి నిద్రపోతున్నట్లు గాఢంగా నిద్రపోతున్నాడు కాని, అతను పెట్టే 'గురక' అందరి ప్రశాంతను చెడగొడుతోంది.

ప్రమిద తన సీటులో కూర్చున్న రెండు క్షణాలకే ఉన్నట్లుండి ఉరుములు... పిడుగులు పడిన శబ్దం! గురక స్టీరియో ఫోనిక్‌లో వినపడినట్లు స్పష్టంగా!!

మరుక్షణంలో లేచి అటు ఇటు కొంత దూరం గమనించి ఎవరూ లేని ఓ క్యాబిన్‌లో ఓ సీటుపై కూర్చుంది. గురక రైలు కూత కంటే భిన్నంగా దూరంగా... ఎక్కడో వినిపిస్తోంది.


రైలు కదిలి చిన్నగా వేగం పుంజుకుంది.

హ్యాండ్ బ్యాగ్‌లో ఉన్న పుస్తకం తీసి చదవడం మొదలుపెట్టింది. నిజంగా 'శాయి రచనలు' చాలా సింపుల్‌గా ఏమీ అతి లేకుండా హాస్యం పండించడంలో వాటి కవే సాటి అనుకొంది మనసులో!

మడిచి ఉన్న పేజీ నుండి చదవడం ప్రారంభించింది. పిల్లలతో పెద్దలు ఏదో అబద్ధం ఆడాల్సి వచ్చినప్పుడు, వారి ప్రశ్నలకు సమాధానం చెప్పలేక పక్కదావ పట్టిస్తే "నీకేం తెలియదు విషయం.... ఇది" అని పిల్లవాడు సమాధానం చెప్పే తీరు చదివి మనసులో ఉన్న నవ్వు పెదాలపై కొచ్చింది.

నవ్వుతూ తలపైకెత్తిన ప్రమిదకు ఎదురు సీటుపై ఓ పదేళ్ళ-పదకొండేళ్ళ అబ్బాయి తననే గమనిస్తుండటం గమనించింది.

స్మార్ట్‌గా, గళ్ళ చొక్కా నలగకుండా మృదువుగా ఉండి, లావుగా, బొద్దుగా ఉన్న అతనిని అంటుకొని ఉన్న బ్రౌన్ కలర్ జీన్స్ ప్యాంట్. ఎంతో రిచ్‌గా ఉన్నాడా అబ్బాయి.



## ఫామ్‌లో పూజా భత్రా

ఉత్తరాది చిత్రాలతోపాటు, దక్షిణాది చిత్రాలలో సహితం నటించిన పూజా భాత్రాకు అదృష్టం కలిసి రాలేదు. ఆమె నటించిన ఏ ఒక్క చిత్రం చెప్పుకోతగ్గ స్థాయిలో హిట్ కాకపోయినా, పూజా భాత్రా అందం, గ్లామర్ పాత్రలను బాలీవుడ్ ప్రేక్షకులు, నిర్మాతలు, దర్శకులు మర్చిపోలేదు. కేవలం ఎక్స్‌పోజింగ్ రోల్స్‌కు మాత్రమే పరిమితమైన పూజా భాత్రా టాలెంట్‌ను దర్శకులు, నిర్మాతలు ఇప్పటికి గుర్తించారు. దీనితో పూజా భాత్రాకు మంచి ఆఫర్స్ వస్తున్నాయి. ప్రస్తుతం ఈ పొడుగు కాళ్ళ సుందరి అక్షయ్‌కుమార్‌తోనూ, అజయ్ దేవగన్‌తోనూ, సునీల్ శెట్టితోనూ, తాజ్‌మహల్ చిత్రంలో నూర్జహాన్ గానూ నటిస్తోంది. తాజ్‌మహల్ చిత్రంతో పూజా భాత్రా దశ తిరిగి పూజా భాత్రా మంచి నటిగా పేరు పొందే అవకాశం ఉందన్నది బాలీవుడ్ భోగట్టా.

తన వైపు చూసి 'హలో' అన్నట్లు పలకరింపు ఉందా నవ్వులో.

చాలా గొప్పింటి బిడ్డలా ఉన్నాడనుకొని దృష్టి మరలా పుస్తకంపై సారించింది ప్రమిద.

రాత్రి కలవరిస్తున్న భర్తతో భార్య అడిగింది.

"రాత్రి రాణీ, రాణీ అంటూ కలవరిస్తున్నారు! ఎవరండీ ఆ రాణీ?!"

"ఓ... అదా... అబ్బే నా ఫ్రెండ్ కుక్క పిల్ల. అది భలే బావుంటుంది, దానిపేరు రాణీ!" అంటూ భర్త చెప్పిన సమాధానికి-

భార్య కొద్దిసేపు ఆగి... "నిన్న ఆ కుక్క పిల్ల మీ కోసం ఫోన్ చేసింది." అంది నింపాదిగా, సమయస్ఫూర్తిని ప్రదర్శించి... ఇది చదివి గట్టిగా బయటకు నవ్వేసింది ప్రమిద. ఈసారి మంచి... గమ్మత్తైన అబద్ధం!! వాక్-చాతుర్యం!!

ప్రమిద నవ్వును గమనిస్తున్న ఆ అబ్బాయి అడిగాడు.

"ఎక్స్‌క్యూజ్‌మీ ఆంటీ మీరే నవ్వుకుంటున్నారు... నాకూ చెప్పరా?" మాటల్లో ఎంతో తియ్యదనం, చక్కటి కలుపుగోలుతనం ఉంది.

"ఏంలేదు!... నీవు ఒంటరిగా జర్నీ చేస్తున్నావా?" అడిగింది.

"నో...నో... మమ్మీ వాళ్ళందరూ ఎస్‌ఫైవ్‌లో ఉన్నారు. నేను ఊరికే సరదాగా అటు ఇటు తిరుగుతుంటే ఇక్కడ కూర్చోవాలనిపించింది... కూర్చున్నాను" అన్నాడు. మాటతీరులో సౌమ్యత ఉంది.

ఎదిగి ఎదగని వయస్సులో కూడా భలే ముద్దొస్తున్నాడా అబ్బాయి.

"నీ పేరు ఏమిటి?" అడిగింది

"మనోహర్..." చెప్పాడు.

"ఏం చదువుతున్నావు?"

సిక్స్త్ క్లాస్..."

అంతలో జోరుగా వెళ్తున్న ట్రైన్ చిన్నగా స్లో అయింది. ట్రైన్ కిటికీలో నుండి దూరంగా... ఏదో ఊరు... చిన్న చిన్న ఇళ్ళు... మనుషులు.

ఇక్కడెందుకు స్లో అయింది అనుకొంటూ ఇటు అటు పరికిస్తుంటే... చెప్పాడా అబ్బాయి.

"ఇక్కడ ట్రాక్ బాగా లేదు ఆంటీ! రిపేరులో ఉంది"

కొద్ది ద్దూరం వెళ్ళి స్పీడ్ అందుకుంది ట్రైన్. చుట్టూ పచ్చని పొలాలు మధ్యలో ట్రైన్ జోరుగా సాగుతుంటే... చల్లని వేకువ... దూరంగా చాటు నుండి తొంగి చూస్తున్న సూర్యుడు ఆహ్లాదంగా ఉంది మనసు.

ఉన్నట్లుండి దగ్గర దగ్గరగా వస్తున్న స్థంబాలను దాటుకొని ఓ స్టేషన్‌లో ఆగిందా ట్రైన్.

ఆ అబ్బాయి ఆ స్టేషన్ పేరు చెప్పాడు.

"కాఫీ తాగుతావా?!" అడిగింది.

"నో... ఆంటి నెక్ట్ స్టేషన్‌లో ఇది రెండు నిమిషాలు ఆగుతుంది. ఇక్కడ థర్‌టీ సెకండ్స్ మాత్రమే ఆగుతుంది" అన్నాడు.

ఆమె ఇటు అటు చూస్తూ కాఫీ... కాఫీ అంటూ శబ్దమయ్యే వైపు దృష్టి సారించింది. చేతిలో ఉన్న పదిరూపాయలనోటు కిటికీ నుండి బయటకు పెట్టబోయింది.

చటుక్కున చేయి పట్టుకొన్నాడా అబ్బాయి. "ఆంటీ! వాడు కాఫీ ఇచ్చేలోపే... ఈ ట్రైన్..."

అబ్బాయి మాట పూర్తికాక ముందే ట్రైన్ కదిలింది.

"చూశారా మీరు డబ్బులు ఇచ్చేసి వుంటే వాడు తీసుకెళ్ళేవాడు... అసలు మనం బస్సులో ట్రైన్‌లో ప్రయాణం చేసేటప్పుడు వస్తువు తీసుకొని ఆపై డబ్బులు ఇవ్వాలి" అని చెప్పాడు.

(18వ పేజీ చూడండి)




ఆటవిడుపు

పిల్లల సచిత్ర మాస పత్రిక

డిసెంబర్

2002 సంచిక

విడుదలయింది

చదవండి! చదివించండి!!

# హైటెక్ అటాక్

(5వ పేజీ తరువాయి)

నిజం! అందానికి వర్చస్సుకు తగినట్లు చాలా తెలివిగలవాడనిపించింది ప్రమిదకు.

"అవును నీకెలా తెలుసు ఈ ట్రైన్ ఇక్కడ 30 సెకన్లు మాత్రమే ఆగుతుందని?" అడిగింది.

"ఎందుకు తెలియదు నేను... నేను ట్రైన్‌లో ఎక్కువగా ప్రయాణం చేస్తుంటానుగా?!"

"ఎందుకు?!" ఆశ్చర్యంగా అడిగింది ప్రమిద.

"మా అమ్మమ్మ ఉండేది కలకత్తా, నానమ్మ మద్రాస్... మామయ్య, అత్తయ్య బెంగుళూరు బాబాయి, పిన్ని వాళ్ళంతా హైద్రాబాద్, మా ఫ్యామిలీ... నెల్లూరు... నాన్నగారు రైల్వేలో టికెట్ కలెక్టర్..." టకటక చెప్పాడు.

"అయ్యబాబోయ్ ఊర్లన్నీ చూస్తావన్నమాట"

"అవును"

"ఎనీహౌ... థ్యాంక్స్"

"ఎందుకు...?!

"జర్నీలో వస్తువులు తీసుకొని డబ్బు ఇవ్వాలి అన్న మంచి విషయం చెప్పినందుకు... పదిరూపాయలు మిగిల్చినందుకు".

"వెల్ కం..." మాటల్లో రిసీవింగ్‌లో హుందాతనం ఉంది.

ఎంతైనా గొప్పింటి బిడ్డలకు బాల్యం నుండే ఆ లక్షణాలు అబ్బుతాయి అనుకుంది మరోసారి.

"ఆంటీ నెక్స్ట్ ట్వంటీ మినిట్స్ తరువాత వచ్చే స్టేషన్లో ట్రైన్ టు-త్రీ మినిట్స్ ఆగుతుంది. అక్కడ కాఫీ బావుండదు కాని టీ బావుటుంది... టిఫెన్ కావాలంటే... ఇడ్లీ మాత్రమే తీసుకోండి. వేరే ఐటం బావుండదు... తినలేరు" చెప్పి లేచాడు.

అతని సలహాకు మురిసిపోయింది ప్రమిద. సో షార్ప్ అండ్ బ్రిలియంట్ బాయ్ అనుకుంది మనసులో.

"నీవెక్కడికి... వెళ్తున్నావ్?"

"ఇప్పుడే వస్తా... మమ్మీ దగ్గరకు వెళ్ళి...!" వెనకవైపుకు పరుగుతీశాడా అబ్బాయి.

సరిగ్గా ఇరవై నిమిషాల తరువాత ట్రైన్ స్టేషన్‌లో ఆగింది.

టీ... ఇడ్లీ ప్యాకెట్ తీసుకొంది. టీ తాగుతూ అనుకొంది. టీ బావుంది. రియల్లీ చాలా లక్కీగా దొరికాడా అబ్బాయి...

సహజంగా డే లాంగ్ జర్నీ అంటే ఎవరూ అంతగా ఇష్టపడరు.... ప్రమిదకూ అంతే! అయినా తప్పని పరిస్థితుల్లో వెళ్తుంది. పదిహేను రోజుల తరువాత ఓ ఇంటర్వ్యూకి అటెండ్ అవ్వాల్సి ఉంది. అక్కడే ఫ్రెండ్ ఇంట్లో ఉండి బాగా ప్రిపేర్ కావాలి.

'టీ గ్లాస్ కిటికీలో నుండి విసిరి టిఫెన్ ఓ అరగంట తరువాత ఛేయవచ్చు అనుకొంది.

ఇంతవరకూ వినబడని... ఉరుములు దూరంగా వినబడసాగాయి. గురక... బీభత్సం... వినబడుతోంది. రకరకాల మనుషులు, రకరకాల మనసులు... రకరకాల నిద్ర... కుంభకర్ణుడు గుర్తొచ్చి నవ్వుకొంది మనసులో.

ఆ అబ్బాయి ఉన్నంతవరకూ ఆమె ధ్యాస గురక వద్ద పోలేదు కాబట్టి... ఆమె చెవుల వరకూ ఆ శబ్దం రాలేదు. రియల్లీ సూపర్ బాయ్ రకరకాల పిల్లల్ని వాళ్ళ జ్ఞానాన్ని చూసింది. కాని ట్రైయిన్ ట్రావెలింగ్ ఇంత నాలెడ్జ్...? చాలా విచిత్రంగా తోచింది. కూటి కోసం కోటి విద్యలు అన్నట్లు మేధావుల్లో అనంత కోటి పిల్ల మేధావులు అనుకొంది.

టికెట్ కలెక్టర్ వచ్చాడు ప్రమిద వద్దకు, టికెట్ చూపింది.

"మీ సీటు ఇది కాదమ్మా!" చెప్పాడతను.

"నా సీటుపైన ఉరుములు పడ్తున్నాయి సార్"

కనుబొమ్మలు ముడివేసి ఆశ్చర్యంగా అర్థం కానట్లు చూశాడు టి.సి.

పంతులు గురక విషయం వివరించి చెప్పింది.

అది పగటి ప్రయాణం కాబట్టి, అంతకంటే ట్రైన్ ఖాళీగా ఉండటంతో, 'సీటు మారమని' చెప్పకుండా టి.సి. నవ్వుకుంటూ వెళ్ళిపోయాడు గురకవైపు.

చేతిలో వున్న పుస్తకం విప్పి దృష్టి సారించింది.

"అప్పు లేని బ్రతుకొక నరకం" చదివి "పొరుగువారిని ప్రేమించు" అనే హెడ్‌లైన్ క్రిందున్న మేటర్ చదవసాగింది.

పొరుగువారి తీరుకు ఏ మాత్రం నెగెటివ్‌గా స్పందించకుండా... పడే నరకయాతన చదివి నవ్వు కొంది తనలో తను.

సరిగ్గా తరువాత పేజీ తిప్పబోతున్నప్పుడు "హాయ్! ఆంటీ... టీ ఎలా ఉంది...?" అంటూ వచ్చాడా అబ్బాయి.

"బావుంది... థ్యాంక్స్"

"అన్నట్లు... టిఫెన్ చేశారా?... టైం పదిన్నర కావస్తోంది".

"నువ్వు చెప్పినట్లు ఇడ్లీ తీసుకొన్నాను కానీ, ఇంకా...", చెప్పేంతలో మధ్యలో అందుకున్నాడా అబ్బాయి.

"లక్షరూపాయల విలువైన మాట ఏంటో తెలుసా?

- ఇది మా బామ్మ చెప్పింది."

"ఏంటి?"

"సమయానికి భోజనం చేయడం-టిఫెన్ తినడం."

విషయం అర్థమై నవ్వింది.

లేచి... "ఇద్దరం చేద్దాం రా!" పిలిచింది.

"నో థ్యాంక్స్ ఆంటీ! నేను చేసి వచ్చా" చలాకీతనంలోనూ నిండుకున్న గౌరవం.

"నేను ముందు బాత్‌రూంకి వెళ్ళి వస్తాను అని ప్రమిద లేచి వెళ్ళబోతుంటే... పక్కనే ఉన్న బ్రష్‌పై పేస్ట్ వేసి ఇచ్చి, "టవల్, సోప్ కూడా ఇప్పుడే తీసుకెళ్ళండి..." అన్నాడు తొందరపెడ్తూ.

నిదానంగా బ్రీఫ్ కేసులోని టవల్, సోప్ తీసుకొని బంగారు గాజులు తీసి అందులో పెట్టింది.

"పదిన్నర కావస్తుంటే... ఇంకా మీరు..." నొచ్చుకుంటూ తొందరపెట్టాడా అబ్బాయి.

తను వెళ్ళిన సరిగ్గా రెండు నిమిషాలు తరువాత స్లో అయింది ట్రైన్. దాదాపు ఆగినంత స్లో అయింది.

గంటముందు అబ్బాయ అన్నమాటలు



## నో డేటింగ్

రాణీముఖర్జీ 'తాను ఇంతవరకూ నేను ఎవరితోనూ డేటింగ్‌కు వెళ్ళలేదని' తెగ అమాయకంగా వాపోయింది. పైగా అలాంటి వాళ్ళెవరైనా ఉంటే చెప్పండి అని కూడా అంటోంది. ఇంతకీ నీకు ఎలాంటి వ్యక్తి కావాలని అడిగితే 'మంచి వ్యక్తిత్వం, హృదయం కలిగిన వాడై ఉండాలి. చూడటానికి అందగాడై ఉండాలి, ప్రతి నెలా ఒక డైమండ్ రింగ్ కొనిచ్చేంత డబ్బున్నవాడై ఉండాలి' అని చెప్పింది. రాణీముఖర్జీకి కాబోయే భర్త కుండాల్సిన లక్షణాలు ఉన్నవారు నిర్భయంగా ట్రై చేసుకోవచ్చు.

# నాగప్పను హతమార్చిన నరహంతకుడు!



అనుకున్నంతా అయింది. నరహంతకుడు మరో ప్రాణి ఉసురు తీశాడు. వంద రోజులకు పైగా తన వద్ద బందీగా ఉంచుకున్న కర్ణాటక మాజీ మంత్రి నాగప్పను హతమార్చి తన రక్త దాహాన్ని తీర్చుకున్నాడు. కర్ణాటక ప్రభుత్వం నాగప్పను విడిపించడానికి రాయ'బేరాలు' ప్రారంభించగానే నాగప్పను వీరప్పన్ వదిలేస్తాడని భావిస్తున్న తరుణంలోనే ఈ హఠాత్పరిణామం జరిగింది. ఈ నెల 8వ తేదీన చెంగట్టి అడవీ ప్రాంతంలో నాగప్ప మృతదేహం లభించింది. కుళ్ళిపోయిన నాగప్ప మృతదేహాన్ని పరిశీలించిన అధికారులు అంతకు రెండు రోజుల ముందే వీరప్పన్ చంపి వుంటాడని భావిస్తున్నారు.

8వ తేదీ ఉదయం నాగప్ప ఇంటి సమీపంలో ఆయన అనుచరుడికి ఒక క్యాసెట్ లభించింది. దానిలో 'తమిళనాడు స్పెషల్ టాస్క్‌ఫోర్స్ జరిపిన ఎన్‌కౌంటర్‌లో గాయపడిన నాగప్పను వదిలేసినట్లు' వీరప్పన్ పేర్కొన్నాడు. దాంతో కర్ణాటక పోలీసులు హుటాహుటీన చెంగట్టి అడవులకి పరుగులు తీశారు. కాని అక్కడ పోలీసులకి నాగప్ప మృతదేహం లభించింది. కుడిఛాతీలోకి బుల్లెట్ దూసుకుపోయినందునే నాగప్ప మరణించినట్లు పోస్ట్‌మార్టం నివేదికలు చెబుతున్నాయి.

(ఒ.వి)

గుర్తొచ్చాయి.

ట్రాక్ సరిగా లేక ఆగి ఉంటుంది అనుకుంది.

ప్రష్ అయ్యి... దాదాపు పదినిమిషాల తరువాత బయటకు వచ్చింది.

తన సీట్లో చూసింది. అబ్బాయి లేడు.

బహుశా ఎక్కడో ప్రక్క క్యాబిన్లో ఉంటాడనుకొని చూసింది. లేడు... బ్యాగ్.. బ్రీఫ్‌కేస్ లేదు!"

ఒక్క క్షణం గుండెల్లో పెద్ద బండ పడినట్లు... ఫీలై... చుట్టూ చూసింది... ప్రక్క క్యాబిన్... ఆ ప్రక్కన... ఇటు... అటు....

పుస్తకం చదువుతూ ఉన్న ఒకతనిని అడిగింది. అతను విచిత్రంగా చూసి పెదవి విరిచాడు.

"ఎస్-ఫైవ్‌లో మమ్మీ వాళ్ళున్నారు..." గుర్తొచ్చి పరుగులాంటి నడకతో... ఎస్-ఫైవ్ అంతా గాలించింది. అక్కడా లేడు!"

అప్పుడే ఎదురైన టి.సిని అడిగింది.

"అతను మీతో వచ్చాడని చెప్పాడే...?" అన్నాడు ఆశ్చర్యంగా!

విషయం అర్థం చేసుకొనేందుకు రెండు నిమిషాలు పట్టింది. ఇది ఓ హైటెక్ మోసమని!

తను చదువుతూ ఆపిన ఆ పుస్తకంలోని, ప్రక్క పేజీ తిప్పి ఉంటే బహుశా జాగ్రత్త పడి ఉండేదేమో?!

అది " ఇచ్చట మోసాలు చేయబడును" అనే ఆర్టికల్! తమాషాగా సాగే ఓ నిజం! నిజమైన తమాషా!!

తరువాతి స్టేషన్లో దిగగానే... స్టేషన్లో రిపోర్ట్ ఇచ్చింది. ఇస్త్రూ చూసింది. పంతులు తన సూట్ కేసూ... సంచి పోయిందని లబోదిబో మంటున్నాడు.

"దొంగతనం ఎక్కడ జరిగింది?" అడిగాడు పోలీసు.

"అసలు నేనెక్కడ ఉన్నానో తెలీదండీ..." ఏడుపుమొఖంతో చెప్తున్నాడు పంతులు.

"మీరెక్కడ దిగాలి" అడిగాడు పోలీసు.

"...." చెప్పాడా పంతులు.

"అంటే మీరు రెండు స్టేషన్లు దాటి వచ్చేరు. మీరు దాగిల్సిన స్టేషనుకు!... ఏం చేస్తున్నారు...?"

మారు మాట్లాడకుండా నిల్చున్నాడా పంతులు.

తను త్వరత్వరగా... రిపోర్ట్ ఇచ్చి...ట్రైన్ ఎక్కింది ప్రమిద. ఆ ఆలోచనల నిండా ఆ అబ్బాయి... ఆ అందమైన... సూపర్ బాయ్, బ్రిలియంట్ బాయ్... అనుకొన్న వాడు ఓ ఛీటర్! ఇంత పెద్ద ఛీటర్ ప్రపంచంలో ఎవరూ లేరు... రోగ్ బ్లడీ ఛీటర్, బ్రిలియంట్ ఛీటర్... గుండె మండిపోతోంది.

పదమూడు వేల రూపాయల విలువ చేసే గాజులు, సుమారు ఇరవై వేలు విలువ చేసే బట్టలు పోయినందుకు కాదు. అంతకన్నా విలువైన సర్టిఫికేట్లు ఉన్నాయందులో...

సరిగ్గా పదిహేను రోజుల తరువాత ఇంటర్‌వ్యూ...! ఆలోచనలు కమ్మి అలమటిస్తోంది హృదయం.

* * * *

సరిగ్గా నాలుగు రోజుల తరువాత పోస్టులో ఓ కవర్ వచ్చింది. ఓపెన్ చేసింది.

సర్టిఫికేట్స్... తన సర్టిఫికేట్స్ ఉన్నాయందులో!

వాటితోపాటు ఓ తెల్లటి కాగితంపై ఇలా వ్రాసి ఉంది.

మరో లక్షరూపాయల మాట:

"జర్నీలో మనకు ఏమాత్రం తెలియని మనుషులను నమ్మకూడదు!"

నిజమే! ఈ హైటెక్ యుగంలో హైటెక్ మోసగాళ్ళు ఉండొచ్చు.

ప్రమిద ఈ సలహాను ఎన్నటికీ మర్చిపోదు. ఎందుకంటే సుమారు ముప్ఫై ఎనిమిదివేలు పర్యవసానంగా ఇచ్చి పొందిన సలహా ఇది!

